# మన(సు)లో మాట

పాఠక మహాశయులకు సంఘమిత్ర సంపాదక వర్గం విజయదశమి శుభాకాంక్షలు. జులై సంచికలోని మేధామాత్రికలు, నవ్వితే నవ్వండి!, నా స్మృతి పథంలో ఒక రోజు, చరితార్థులు శీర్షికలో సర్వేపల్లి రాధాకృష్ణ గారి జీవిత విశేషాలు శీర్షికలు మీకు నచ్చినందుకు సంతోషం. ఈ సారి బాలమిత్రలోని పిల్లల క్రాస్‌వర్డ్ ను, ఇచ్చిన కొన్ని క్లూస్‌ను బట్టి పదాన్ని కనుక్కోవడము చాలామంది పిల్లలు చేసి సమాధానములు పంపడం ప్రశంసనీయం. బాలమిత్రను మరింత ఆకర్షణీయముగా తీర్చిదిద్దాలనే మా ప్రయత్నమునకు మీ సలహాలు, సహాయము ఎంతో అవసరము. మీ సలహాలను, ఏవైనా పిల్లలకు ఉపయోగపడే పాటలు, పద్యాలవంటివి పంపితే, వాటిని పత్రికలో ఆసక్తిని పెంపొందించే విధముగా ప్రచురించే ప్రయత్నం చేస్తాం.

గత సంచికలో ప్రచురించలేకపోయిన 'మన ఆచారాలు - అంతరార్థములు' అన్న శీర్షికను ఈసారి ప్రవేశపెడుతున్నాము. మరపురాని అనుభూతులను తెలియజేస్తూ 'నా స్మృతి పథంలో ఒక రోజు' శీర్షికకు మీరు కూడా మీ మరపురాని అనుభవాలను పంపవచ్చు. ఈ సంవత్సరము కూడా జూన్ - జులై నెలలలో (అమెరికాలో) పిల్లలకు వేసవి సెలవులలో "శ్రీనివాస రామానుజన్ మేథమేటిక్స్ క్లబ్" నిర్వహించాము. దీనికి పలువురు పిల్లలు హాజరయి, సమస్యలు సాధించడానికి చిట్కాలు నేర్చుకున్నారు. మేధామాత్రికలు శీర్షికను ఈసారి ముగిస్తున్నాము.

ఈసారి 'పదచదరంగం', 'సమస్యలతోరణం', 'చెప్పుకోండి చూద్దాం!', "పిల్లలకు పద చదరంగం" (ఆంగ్లములో) శీర్షికలకు సమాధానములు ఎక్కువగానే అందాయి. ఈసారి సంచికలోని పదచదరంగం, చెప్పుకోండి చూద్దాం!, సమస్యలతోరణం, పిల్లలకు పదచదరంగం మొదలైన అంశాలకు సమాధానములు డిశంబరు 15లోగా తెలుగులోగాని, ఇంగ్లీషులోగాని పంపవచ్చు. మళ్ళీ సంక్రాంతి సంచికలో కలుద్దాం! అభినందనలతో ...

సంఘమిత్ర సంపాదక వర్గం.